# వరించని అదృష్టం

రచన:
శ్రీ చిల్లా సత్యనారాయణరెడ్డి

ఆ రోజు ఆదివారం.

యింటిదగ్గర యేమీ తోచకపోతే రామచంద్రం యింటికేసి వెళ్ళాను. కాస్సేపు కాలక్షేపం అవుతుంది కదా అని! నన్నంత దూరం నుండే చూసి నవ్వుతూ ఆహ్వానించాడు రామచంద్రం.

కూర్చున్నాక, 'ఏమిటిలా దయచేశావ్'- అన్నాడు. 'ఆఁ! యేముందిలే! యీవాళ శలవు కదూ. అందుకే ఒక్కణ్ణే యింటిదగ్గర బోర్ అనిపిస్తే యిలా వచ్చాను' అన్నాను.

'సరేలే యీ పుస్తకం చదువుతూండు వస్తాను' - అనేసి, లోనికి వెళ్ళిన రామచంద్రం కొద్దిసేపట్లోనే రెండు కాఫీ కప్పులతో తయారయ్యాడు.

'యిప్పుడిదంతా ఏమిటోయ్ హడావిడి' అంటే-

'అది తర్వాత చూద్దాం ముందు కానియ్ బ్రదర్! చల్లారితే ఉత్సాహం చచ్చిపోతుంది' అంటూనే చేతికి కప్పు అందించాడు కిమ్మనకుండా కాఫీ త్రాగటం పూర్తి చేశాను.

ఆ తర్వాత అలా ఆఫీసు గొడవలుతో ప్రారంభించి. చైనా అణుబాంబ్ ప్రయోగం సోవియట్‌లో కృశ్చేవ్ పదవీ విరమణ.. అమెరికాలో తిరిగి యెన్నికలూ ... యిండియాలో ఆహార సమస్య...వరకూ సాగిపోయిన మా సంభాషణ-'పోస్ట్' అన్న కేకతో ఫుల్‌స్టాప్ పడింది.

కవరు చించి చదివింతర్వాత రామచంద్రం చెప్పిన సారాంశం యిది—' 'సర్వీస్ కమిషన్ పరీక్షకి 2 వ తేదీన విజయవాడ రమ్మని' అంతకు ముందు రోజేనాకూ పరీక్షకి రమ్మని వచ్చింది. ఆ సంగతే చెప్పేసరికి అతడు చాలా ఆనందించాడు యిద్దరం కలిసి వెళ్ళొచ్చు కదా అని!

ఆ రోజు ఉదయానికే విజయవాడలో దిగబడ్డాం. స్టేషనుకు దగ్గర్లోనేవున్న లాడ్జింగ్‌లో రూమ్ తీసుకున్నాం. కాలకృత్యాలనంతరం కాఫీలు త్రాగటం ముగించి డ్రెస్ చేసుకుని బయల్దేరాం.

ఎగ్జామినేషన్ సెంటర్ ఓ రెండు మైళ్ళుంటుంది మేం దిగిన హోటలుకి బస్ మీద వెళ్ళొచ్చని బస్‌స్టాప్ దగ్గర కాస్సేపు పడిగాపులు కాశాక రానేవచ్చింది బస్సు రాకెట్‌లా దూసుకుంటూ! అంత రష్‌లోనూ భుజాభుజాలు రాపాడుకుంటూ ఎలా అయితేనేం కాస్త చోటు సంపాదించుకున్నాం. బస్సు భారంగా కదిలిపోయింది.

సగం దూరం వచ్చాక కండక్టరుకి డబ్బులిద్దాం కదా అని నే పర్సుతీసియివ్వబోతుంటే రామచంద్రం నన్ను వారించాడు తనిస్తానని. సరే లెమ్మని వూరుకున్నాను. యింకేముంది? రామచంద్రం ఖంగారుగా ఫాంటు జేబులు వెతుకుతున్నాడు. అతని ముఖ కవళికల్ని బట్టి అర్థం చేసుకున్నాను పర్సు పోగొట్టుకున్నాడని 'యేమైంది' అన్నట్లు చూశానతని వేపు.

'యింకేమయింది. పర్సు పడిపోయింది'— అన్నాడు నీరసంగా నయాగారా పైసంత ముఖం చేసుకుని. చుట్టూ అందరూ సానుభూతిగా చూశారతని వేపు.

సరేలేనే యిస్తానని చెప్పి కండక్టరుకి డబ్బులిచ్చేసి బస్ ఆపి పర్సు వెతికించమన్నాను. వాడంటాడు కదా-

'సార్! విజయవాడలో పర్సులు కొట్టేయడం మామూలే! యిప్పుడెక్కడని వెతుకుతాం? ఎవర్నని అడుగుతాం? మా కిప్పటికే ఆలస్యమయిపోయింది' అన్నాడు అక్కణ్ణుంచి కదిలిపోతూ. వాడన్నదీ నిజమే, ఎవరిజాగ్రత్తలో వాళ్ళుండాలి అనుకుని వూరుకున్నాం.

రామచంద్రం పర్సు పోయిందంటే నాకసలు నమ్మశక్యంగాకుండా వుంది. ఎందుకంటే డబ్బు విషయంలో చాలా జాగ్రత్తయిన మనిషి. అనవసరంగా ఖర్చు పెట్టే రకం కాదు. ఒక విధంగా చూస్తే పిసినిగొట్టి వాడేనని అనిపిస్తుందొకోసారి.

రాత్రి అంతా అతడు ట్రెయిన్‌లో సరిగ్గా నిద్రపోయినట్టేలేదు. పర్సు జేబుల్లోపెట్టి పడుకుంటే ఎక్కడ కాజేస్తారోనని బాగ్ తెరచి బట్టలమధ్య యిరికించి బాగ్ తలక్రింద పెట్టుకునే తెల్లవార్లూ జాగరణ చేశాడు. అతని అర్థంలేని భయానికి తనలోతనే నవ్వుకున్నాను తాను.

కాని యిప్పుడు రామచంద్రం నిజంగా పర్సు పోగొట్టుకున్నాడా? అన్న సమస్య నన్ను అమితంగా పీడిస్తూంటే భరించక - 'పర్సు జేబులో వేసుకొచ్చావా?' - అని అడిగాను. దాంతో చిర్రెత్తిపోయాడు రామచంద్రం.

'పర్సు వేసుకురాపోవటం ఏమిటోయ్? నీ ముఖం. ఐదు పదులు. ఒకటా? రెండా?'— అని సాగదీశాడు.

'పోన్లే పరీక్ష వ్రాశాక పోలీస్‌కి కంప్లయింట్ యిద్దాం విచారించకు' అన్నాను ధైర్యం చెబుతూ. ఏకళనున్నాడో కాని, రామచంద్రం ముఖం వేళ్ళేసుకుని, మారు మాట్లాడలేదు. యింతలో బస్‌స్టాప్ వచ్చేసింది. యిద్దరం బస్‌దిగి నంబర్ నోట్‌చేసుకుని పరీక్షహాలుకి వెళ్ళిపోయాం.

చిత్రం ఏమిటంటే ఎకామినర్ హాలు టికెట్ అడిగేదాకా రామచంద్రానికి వంటిమీద తెలివేలేదు. కళ్ళు తేలబెట్టి నిల్చున్నాడు నిస్సహాయంగా. అప్పుడెలాగో అతనికి పరిస్థితంతా నచ్చజెప్పాక, పరీక్ష వ్రాయటానికి కూచోనిచ్చాడు. సహృదయుడు గనుక లేకుంటే రామచంద్రంతిరిగి వెళ్ళిపోవాల్సిందే!

నాకంటే ముందుగానే పరీక్ష వ్రాసేసి, పైన నుంచున్నాడు. అతని ముఖమే చెబుతుంది పరీక్ష సరిగ్గా రాయలేదని. యింకా అడగటం దేనికని వూరుకున్నాను. దిగులుగా నాతోనే నడుస్తున్నాడతను.

వుడిపి హోటల్లో కాఫీ త్రాగి పోలీస్‌స్టేషనుకి వెళ్ళి అన్ని వివరాలూ యిచ్చి కంప్లయింట్ చేశాం. కొంతసేపట్లో దర్యాప్తు చేస్తామని హామీ యిచ్చారు సబ్ యిన్స్పెక్టర్ సుందరం. అతనిదగ్గర శలవు తీసుకుని రిక్షా ఎక్కి మేం దిగిన హోటలుకి చేరుకునాకున్నాం. అప్పటికి సరిగ్గా పన్నెండున్నరయింది.

ఆకలి ఆవురావురు మంటుంటే రిక్షాదిగి, భోంచేసి రూమ్ తలుపులు తెరిచాం. బట్టలు మార్చుకుని కాస్సేపు విశ్రాంతి తీసుకుందామని.

రామచంద్రం కుర్చీమీద కూలబడ్డాడు. భుక్తాయాసం తీరలేదంటూ!

నా బాగ్ తెరచి చూస్తే యింకేముంది? దాన్నిండా... చీరలూ...ఓ రవికె...టాయిలెట్ సెట్...వగైరా ... వగైరా ... నా గుండె...గుభేల్ మంది! అయితే ట్రావిలింగ్

(తరువాయి 26వ పేజీలో)




రోడ్డుమీద యాక్సిడెంటు జరుగుతుంది. ఆ ప్రక్కనున్న పోలీసు ఇదంతా ధర్యాప్తు చేస్తూ యాక్సిడెంటు జరిగిన దగ్గరకొచ్చి ఇలా ప్రశ్నించాడు.

పోలీసు: నీ పేరేమిటి ?

ఒకడు: ధర్మరాజు.

పోలీసు: నీవు అబద్ధం ఆడుతున్నావు. సరియైన పేరు చెప్పు లేకపోతే అరెస్టు చేస్తాను!

ఒకడు: నేను అరెస్టుఅవను అసలు నీకు నమ్మకం లేకపోతే నా పేరు 'అహింసామూర్తి' జాగ్రత్తగా నోట్ చేసుకో.

—శ్రీ అడపా రామక్రిష్ణ - వైజాగ్

× × ×

జడ్జి: నిన్ను ఈ బోనులో 22వ సారి చూస్తున్నాను; ఇకముందైనా నన్ను చూడబోవని తలుస్తా.

నేరస్థుడు: ఏంసార్, మీరు ఉద్యోగంనుండి రిటైర్ అవుతున్నారా!

—ఆట్లూరి శరత్ బాబు, విజయవాడ.

× × ×

ముసలాయన: అయ్యా నాకు ఉపనయము జరుగుతుంది. మా అబ్బాయికికూడా పెళ్ళి జరగబోతుంది మీరు కొంచెం 'హెల్ప్' చేయాలి!

శాస్త్రులు: ఇదేమిటి యింత పెద్ద వయస్సులో మీకు ఉపనయమా? ఆహా! ఎంత అపచారము!!

ముసలాయన: అది కాదయ్యా! పెళ్ళినాటి ఉపనయనము కాదు. నాకు చత్వారము కలదు అందుకోసమే కొంచెం డబ్బు సమకూర్చి సహాయం చేస్తారని...

—ముసర్ల లక్ష్మీనారాయణమూర్తి - విశాఖపట్నం-2

× × ×

షావుకారి: (వంకాయలు గంపని చూచి)యీ గంపెంత నాయుడూ ?

నాయుడు: యీ గంపఖరీదు పదిఅణాలండీ.

షావుకారి: ఏంటీ! యీ వంకాయల గంపే!?

నాయుడు: ఔనండీ.

షావుకారి: అయితే రూపాయిస్తాను ఆ వంకాయలు ఈ సంచిలో పొయ్.

నాయుడు: ఎల్లెల్ల వయ్యా! వంకాయలతో కలిపయితే! నాలుగు రూపాయలౌతాదండి.

—శ్రీ శేష్, భీమిలి.

(8వ పేజీ తరువాయి)

లో నాబాగ్ పని కాస్తా అయిపోయిందన్నమాట! దాన్నిండా వులెన్ ట్రౌజర్స్... షర్ట్లు మఫ్లర్లూ...యింక ... ఆలోచించలేకపోయాను. తలగిర్రున తిరిగినట్లయింది.

పుట్టెడు దుఃఖంలోనూ రామచంద్రంగాడికే నయం పర్సు పోతే పోయిందిగాని... బట్టలూ ... వగైరా...అన్నీ ...నిక్షేపంగా వున్నాయనిపించింది.

కాని...కాని ... అతడి పర్సు పోనేలేదు! బట్టలమధ్య భద్రంగా పదిల పర్చబడి వుందని ...ఆలస్యంగా తెల్సింది. యింతకీ నాదే దురదృష్టమన్నమాట!

Edited and Published by A. N. Raghavachar, No, 32, Krisnappa Naick Tank St, Madras I
Printed by V Kuppuswamy Chetty Bharathamatha Press, No. 39, Anderson St;, Madras-I